ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని అంటూ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రాజకీయ పార్టీలు తగినన్ని వనరులు లేకుండానే తాయిలాలు, ఉచితాలు ప్రకటించడం సరికాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.
3. ఇండి కూటమి అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి CAA ని రద్దు చేస్తుందన్న కాంగ్రెస్ నేత చిదంబరం ప్రకటనను బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు.
4. ఎదుగుతున్న ఇండో-పసిఫిక్ ప్రాంతీయ నిర్మాణంలో ఆగ్నేయాసియా దేశాల సంఘం గట్టి కీలకమైన పాత్ర పోషించగలదని మన దేశం విశ్వసిస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జై శంకర్ తెలిపారు.

PM

బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని అంటూ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. చత్తీస్ గడ్ లో ఈరోజు జంజ్ గిర్ చంపా లోక్ సభ నియోజకవర్గంలో ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ... దేశంలో రాజ్యాంగాన్ని ఎవ్వరు మార్చలేరని ప్రజలకు స్పష్టం చేశారు. దేశ స్వాతంత్రం నుంచి కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని కానీ

భారతీయ జనతా పార్టీ మాత్రం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ మంత్రాన్ని  ఆచరిస్తోందని చెప్పారు. బిజెపి పేదలు, యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తోందని అన్నారు. డ్రోన్స్ విప్లవానికి మహిళలు నాయకత్వం వహిస్తారని అందుకే మహిళలకు డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ వ్యయాన్ని తగ్గిస్తుందని ప్రధానమంత్రి అన్నారు.  3 కోట్ల మంది మహిళలను లక్ పతి సోదరీమణులుగా మార్చడం బిజెపి ప్రభుత్వం లక్ష్యమని నరేంద్రమోదీ తెలిపారు.

NSD

4th PHASE ELECTIONS

లోక్ సభ నాలుగో దశ ఎన్నికల నామినేషన్ల    దాఖలు ప్రక్రియ ఈనెల 25తో ముగు స్తుంది. మరుసటి రోజు నుంచే నామినేషన్ల పరిశీలన మొదలవుతుంది. ఈనెల 29 లోపు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకో వచ్చు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో సహా 10 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 లోక్ సభ నియోజకవర్గాల్లో మే నెల 13న నాలుగో దశ ఎన్నికలు జరగనున్నాయి.

NSD

**AMITH SHAH:**

ఇండి కూటమి అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి CAA ని రద్దు చేస్తుందన్న కాంగ్రెస్ నేత చిదంబరం ప్రకటనను బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. కొత్త ఢిల్లీలో ఒక వార్తా సంస్థతో అమిత్ షా మాట్లాడుతూ... ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అందరికి సమన్యాయం అందించడానికి కట్టుబడి వుందని,    CAA  ను రద్దు చేయడం జరగదని స్పష్టం చేశారు. సకాలంలో న్యాయం అందించేందుకు ఉద్దేశించిన మూడు క్రిమినల్ చట్టాలను అనుకున్న సమయానికి అమలులోకి తెస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.

**NSD**

**JAI SHANKAR:**

ఎదుగుతున్న ఇండో-పసిఫిక్ ప్రాంతీయ నిర్మాణంలో ఆగ్నేయాసియా దేశాల సంఘం ఆసియాన్ గట్టి కీలకమైన పాత్ర పోషించగలదని మన దేశం విశ్వసిస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జై శంకర్ తెలిపారు. మొదటి ఆసియాన్ భవిష్యత్తు ఫోరమ్ మొదటి సమావేశంలో దృశ్య మాధ్యమం ద్వారా డాక్టర్ జై శంకర్ మాట్లాడుతూ.. మన దేశానికి చెందిన భారత – పసిఫిక్ మహాసముద్రం కార్యక్రమం IIPOI కి భారత్ పసిఫిక్ పై ఆసియాన్ అవుట్ లుక్ AOIP కి మధ్య ఉన్న సుహృద్భావం గట్టి కార్యాచరణకు అవకాశం కల్పిస్తోందని అన్నారు. ఆసియాన్ అనేది భారతదేశపు యాక్ట్ ఈస్ట్ విధానానికి గుండెకాయ వంటిదని, మన దేశపు విస్తృత భారత్ పసిఫిక్ కార్యక్రమానికి మూల స్తంభమని అభివర్ణించారు. ప్రపంచంలోని దక్షిణాధి దేశాలు తమ ఆలోచనలను సమర్పించే సమయం వచ్చిందని అంతర్జాతీయ వ్యవహారాల్లో ఈ దేశాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**NSD**

PM RANKING:

ఉన్నత విద్యకు సంబంధించి కాకరెల్లి సైమండ్స్ QS ప్రపంచ ర్యాంకింగ్స్ లో భారత్ పనితీరు ప్రోత్సాహకరంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోది అన్నారు. భారత యువశక్తికి లబ్ధి చేకూర్చే విధంగా భవిష్యత్తులో నాణ్యమైన విద్యను అందించడంపైనే తమ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారిస్తుందని చెప్పారు. పరిశోధన , ఆవిష్కరణలపైనే పూర్తిగా దృష్టి కేంద్రీకరిస్తున్నట్టు ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా తెలిపారు. ఈ సందర్భంగా QS సీఈఓ నుంజియో కాకరెల్లి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య సమావేశం జరిగింది. ఈ ఏడాది G20 దేశాలన్నింటిలోకి భారత విశ్వవిద్యాలయాలు మెరుగైన పనితీరు కనబరిచాయని కాకరెల్లి ఈ సందర్భంగా తెలిపారు. భారతీయ యూనివర్సిటీలు ప్రపంచంలోనే అతివేగంగా ఎదుగుతున్న పరిశోధనా కేంద్రాలుగా రూపాంతరం చెందుతున్నాయని ఆయన అన్నారు. త్వరలోనే తమ సంస్థ సబ్జెక్టుల వారీగా ప్రపంచ ర్యాంకులను ప్రకటిస్తుందని కాకరెల్లి తెలిపారు.

NSD

PRIYANKA GANDHI:

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన బహిరంగ ర్యాలీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగం, ధరల పెరుగుదల అంశాన్ని లేవనెత్తారు. ఖరీదైన గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్, బంగారం, వెండి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల రుణాలను మాఫీ చేసిందని , రైతుల రుణాలను మాఫీ చేయడం లేదని ఆమె ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదని , ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రులను అన్యాయంగా అరెస్టు చేసిందని ప్రియాంక గాంధి ఆరోపించారు.

NSD

**VENKAIAH:**

రాజకీయ పార్టీలు తగినన్ని వనరులు లేకుండానే తాయిలాలు, ఉచితాలు ప్రకటించడం సరికాదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాజకీయ నాయకులు తరచు పార్టీలు మారడాన్ని అడ్డుకునేందుకు పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి పద్మవిభూషణ్ అవార్డును స్వీకరించిన తర్వాత న్యూఢిల్లీలోని తన నివాసంలో జరిగిన ఒక ఇష్టాగోష్టి కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... తనకు పద్మ విభూషణ్ రావడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ అవార్డు అందుకోవడంతో సమాజానికి మరింత సేవ చేయవలసిన బాధ్యత తనకు పెరిగిందని అన్నారు. నిన్న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ విభూషణ్ అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే.

DESK

**AMITH SHAH:**

కేంద్ర మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా ఎల్లుండి మెదక్ లోక్ సభ నియోజకవర్గం సిద్దిపేటలో బహిరంగ సభల్లో పాల్గొంటారు. మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా అమిత్ షా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సిద్దిపేటలో డిగ్రీ కళాశాల మైదానంలో సభలో ప్రసంగించిన తర్వాత అమిత్ షా హైదరాబాద్ వచ్చి ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఇదిలా ఉండగా, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అనురాగ్ సింగ్ ఠాకూర్ – రేపు నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవీలత తరుపున జరిగే ర్యాలీలో పాల్గొంటారు.

**MSL**

**PROCESSION:**

ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని వివధ ప్రాంతాల నుంచి చేపట్టిన శోభాయాత్ర ఈ సాయంత్రం ప్రశాంతంగా కొనసాగుతోంది. గౌలిగూడలోని రామాలయం నుంచి ఈ ఉదయం ప్రధాన శోభాయాత్ర ప్రారంభమైంది, సికింద్రాబాద్ లోని తాడ్ బండ్ లో గల ప్రముఖ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఈ రాత్రికి ముగుస్తుంది. అలాగే జంట నగరాల్లోని వివిధ ప్రాంతాల్లో రామాలయాలు, హనుమాన్ ఆలయాలు నిర్వహిస్తున్న పలు ఊరేగింపులు ప్రధాన శోభాయాత్రను కలుసుకుంటాయి. వేలాది భక్తులు ఈ ఊరేగింపుల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ ఊరేగింపులు – ఎటువంటి అవాంఛనీయ సంఘునలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగేందుకు పోలీసులు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**SDP**

**OSMANIA**

హైదరాబాద్ లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ భవనం త్వరలోనే ట్రేడ్ మార్క్ హోదా పొందనుంది. దీంతో విశ్వవిద్యాలయ యాజమాన్యం తమ సేవలు ,

వస్తువులను మార్కెట్ చేసుకునేందుకు ఈ ట్రేడ్ మార్క్ ను ఉపయోగించుకునే ప్రత్యేక హక్కును కలిగి ఉంటుంది. కొన్ని ప్రైవేటు సంస్థలు ఉస్మానియా యూనివర్సిటీ భవన చిహ్నానాన్ని తమ మార్కెటింగ్ అవసరాలకు ఉపయోగించుకుంటున్నాయని గమనించిన తర్వాత ఇలా తమ భవనానికి ట్రేడ్ మార్క్ కల్పించాలని దరఖాస్తు పెట్టుకున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ ఐపిఆర్ చైర్మన్ జిబి రెడ్డి తెలిపారు. ఇకపై అనుమతి లేకుండా ఎవరు ఉస్మానియా యూనివర్సిటీ చిహ్నాన్ని తమ లోగోలు , సావనీర్లలో ఉపయోగించుకోవడానికి వీలులేదని జిబి రెడ్డి చెప్పారు.

IPL:

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈ రోజు చెన్నై సూపర్ కింగ్స్ , లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఈ సాయంత్రం 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు నాలుగో స్థానంలో ఉండగా, లక్నో సూపర్ జెయింట్స్ ఐదో స్థానంలో కొనసాగుతోంది.

NSD

**PM-NARENDRA MODI**

Senior Bharatiya Janata Party leader and Prime Minister Narendra Modi, while addressing the public meeting in Sakti under Janjgir Champa Lok Sabha constituency of Chhattisgarh today, said that Congress keeps spreading false propaganda that BJP will change the Constitution or abolish reservation. He assured the people that no one could change the Constitution of the country. Mr Modi said that since independence, Congress has been doing appeasement and vote bank politics, but the Bharatiya Janata Party is a party that follows the mantra of “Sabka Saath- Sabka Vikas”. He said that BJP’s priority is the welfare of the poor, youth, women and farmers. Mr Modi said that the BJP government at the Centre is engaged in increasing the participation of women in farming. He said that modern technology like drones will reduce the cost of farming and women will lead this drone revolution, and for this, women are being given training as drone pilots. He said that the aim of the BJP government is to make 3 crore